# అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలి



నర్సింహులపేట: మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న దామోదర్‌రెడ్డి, నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 19: ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రం, రూప్లాతండా జీపీ పరిధిలో మరిపెడ ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శారద, నిత్యమ్మ, సర్పంచులు ప్రచారం నిర్వహించారు. వలస వచ్చిన నాయకులు లేనిపోని మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని, వారిని నమ్మవద్దన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే, పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, సర్పంచ్ లక్ష్మి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తాళ్లపల్లి రాణి, జగదీశ్వర్, రమేశ్, నాగన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

***దంతాలపల్లిలో ప్రచార హోరు***

దంతాలపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, దాట్ల, గున్నెపల్లి, రామానుజపురం గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి డోర్నకల్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆలోచించి అభివృద్ధి చేసే నాయకులకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమ, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, జిల్లా నాయకులు నూకల గౌతమ్‌రెడ్డి, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రాములు, రామకృష్ణ, పోమేశ్వర్, మహిళా అధ్యక్షురాలు గిర్వాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.



దంతాలపల్లి: రామవరంలో ప్రచారం చేస్తున్న గౌతమ్‌రెడ్డి



నర్సింహులపేట: ఎర్రచక్రుతండాలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



దంతాలపల్లి: కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

## చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 19: డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద ఆదివారం ఎలాంటి ఆధారాలు లేని నగదును స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం నుంచి డోర్నకల్‌కు వ్యాన్‌లో వస్తున్న రవి కుమార్‌ను చెక్ పోస్టు వద్ద తనిఖీ చేయగా అతడి వద్ద రూ. 94,400 గుర్తించారు. నగదుకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు చెక్ పోస్టు సిబ్బంది తెలిపారు.

## ముత్యాలమ్మతల్లి ఆలయం ప్రారంభోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, పాల్గొన్న గ్రామస్తులు

కురవి, నవంబర్ 19: మండలంలోని నేరడ గ్రామంలో రాయినిపట్నానికి చెదిన బంటు రమేశ్‌గౌడ్, లలిత దంపతులు రూ.5లక్షల సొంత ఖర్చులతో ముత్యాలమ్మ ఆలయాన్ని నిర్మించారు. ఆదివారం నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమానికి జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దాత కుటుంబ సభ్యులను అభినందించారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ముఖ్యంగా గ్రామదేవత గుడి నిర్మించుకోవడం శుభప్రదమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గుండోజు శ్రీనివాస్, బోడ శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు ఐలి నరహరి, కిశోర్‌వర్మ, మట్ట చిన్నసైదులు, తండా వీరన్న, అచ్చానాయక్, కోల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న విద్యాసాగర్

## సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయం

### మహబూబాబాద్ ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్

డోర్నకల్, నవంబర్ 19: సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పని చేస్తున్నట్లు మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్‌లో కౌన్సిలర్ కొండేటి హేమచంద్రశేఖర్‌తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. డోర్నకల్ మున్సిపాలిటీలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నర్సింగ్, బండారి శ్రీను, కొండేటి వినయ్, సందీప్ పాల్గొన్నారు.

***మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం***

మున్సిపాలిటీలోని 3, 9, 10 వార్డుల్లో చైర్మన్ వాంకుడోత్ వీరన్న మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి జరిగిందని, కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు కాలా సురేందర్ కుమార్‌జైన్, బోరగళ్ల శరత్‌బాబు, నాయకులు మల్లం అనిల్, సుర మధు, ధరావత్ కృష్ణ పాల్గొన్నారు.

***సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి: ఎంపీటీసీ***

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి జరిగిందని ఉయ్యాల వాడ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్ అన్నారు. ఆదివారం గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఊరూరా అభివృద్ధికి నిధులు, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. డోర్నకల్ నియోజకవర్గం తొమ్మిదిన్నరేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ గెలిస్తే తెల్లరేషన్ కార్డుదారులకు రూ. 5లక్షల బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందుతుందని, కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నున్న జగన్, గుండి నాగేశ్వరరావు, లక్ష్మణ్, నర్సింహారావు, ఉపేందర్, అంజీ, ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

# రెడ్యానాయక్‌తోనే సమగ్రాభివృద్ధి



కరపత్రం అందిస్తూ ప్రచారం చేస్తున్న సాహేదా బేగం



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శారద

మరిపెడ: రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్ అన్నారు. మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజారంజాకమైందన్నారు. మాజీ జడ్పీటీసీ గుడిపూడి మంజులా నవీన్ పాల్గొన్నారు.

***ముస్లింల మద్దతు రెడ్యానాయక్‌కే..***

ముస్లింల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదని బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకురాలు సాహేదా బేగం అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని ముస్లింల కాలనీల్లో ఆమె రెడ్యానాయక్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేయనున్న మ్యానిఫెస్టోలో సన్నబియ్యం, రూ.400కే గ్యాస్, రూ.16వేల రైతుబంధు, రూ.5లక్షల కేసీఆర్ బీమాతో పాటు ఆసరాతో రూ.5016లు, దివ్యాంగుల పింఛన్ రూ.6,016, సౌభాగ్యలక్ష్మి రూ.3వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీ గురుకులం, షాదీ ముబారక్ తదితర పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌డీ లతీఫ్, కౌన్సిలర్లు విసారపు శ్రీపాల్‌రెడ్డి, మక్సూద్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

***తండాలను జీపీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే***

తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనులకు స్వయం పాలన అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. మండలంలోని బావోజీగూడెంలో రెడ్యానాయక్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, గిరిజనుల అభ్యున్నతికి చేసిన కృషికి రుణపడి ఉంటామన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా బాల్నిధర్మారం, తండాధర్మారం, లచ్చుతండా, గాలివారిగూడెం గ్రామాల్లో పార్టీ జిల్లా నాయకుడు గుగులోత్ రాంబాబు నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిత్యం ప్రజల మధ్య ఉండే రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎంపీపీ వెంకన్న, నారెడ్డి కవిత రెడ్డి, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



తండా ధర్మారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు రాంబాబునాయక్, పాల్గొన్న కార్యకర్తలు



బావోజీగూడెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అజ్మీరారెడ్డి